# **REVISED**

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 2, జూలై, 2015

రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమయ్యే నిధులు సమకూర్చే బాధ్యతను నీతి ఆయోగ్ తీసుకోవాలని, తిరిగి వాటిని చెల్లించడానికి కూడా రాష్ట్రాలు సిద్దంగా ఉన్నాయని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగారియా గురువారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, పథకాల నిర్వహణ, ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రణాళికా సంఘం స్థానంలో ఏర్పడిన నీతి ఆయోగ్ మరింత సమర్దవంతంగా చేయాలని ముఖ్యమంత్రి ఆకాక్షించారు. గతంలో నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రణాళికా సంఘం నిధులు మంజూరు చేసేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలకు నీతి ఆయోగ్ నిధులివ్వాలని, మళ్లీ వాటని వడ్డీతో పాటు రాష్ట్రాల నుంచి తీసుకోవాలన్నారు. దీనివల్ల నీతి ఆయోగ్ కూడా బలోపేతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్, హరితహారం తదితర పథకాలను వివరించారు. నీటి పారుదల ప్రాజెక్టులతో పాటు, ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పారు. కొత్త పారిశ్రామిక విధానంతో పాటు తెలంగాణ రాష్ట్రం చేపట్టిన మిషన్ కాకతీయ, వాటర్‌గ్రిడ్ లాంటి కార్యక్రమాలను అరవింద్ పనగారియా అభినందించారు. కేంద్రం వద్ద మూలుగుతున్న క్యాంపా నిధులను వాటా ప్రకారం రాష్ట్రాలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

- ✓ విభజన బిల్లులో హామి ఇచ్చిన విధంగా తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక సహాకారం అందించాలని సిఎం కోరారు.
- ✓ ఎఫ్ఆర్‌బిఎమ్ పరిమితిని 3 నుంచి 3.5 శాతానికి పెంచాలని సిఎం కోరారు.

ముఖ్యమంత్రి చేసిన వినతుల పట్ల పనగారియా సానుకూలంగా స్పందించారు. సమావేశంలో మంత్రులు కె.తారకరామారావు, జగదీష్‌రెడ్డి, ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు జిఆర్.రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, సీనియర్ అధికారులు ప్రదీప్‌చంద్ర, బిపి.ఆచార్య, నర్సింగ్‌రావు, ఎంజి.గోపాల్, సోమేష్‌కుమార్, రాజేశ్వర్ తివారీ, ఎస్‌కె.జోషి, రేమాండ్ పీటర్, శాంతికుమారి, స్మితాసభర్వాల్, నీతి ఆయోగ్ అధికారులు తపస్య, ఎకె.జైన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రితో సమావేశానికి ముందు అరవింద్ పనగారియా, అధికారులు తపస్య, ఎకె.జైన్ మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కిషన్‌నగర్ గ్రామాన్ని సందర్శించారు. నందిగాంలో మిషన్ కాకతీయ పనులు చూశారు. రాయికల్‌లో పాలీ హేజ్‌లను పరిశీలించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం